క్లుప్తంగా

ఈడీ నోటీసులు బీజేపీ వ్యూహం



హన్మకొండ: ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కుట్రలో భాగంగానే ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవితకు ఈడీ నుంచి నోటీసులు అందాయని భారత్ జాగృతి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితకు రాజకీయ దురుద్దేశంతోనే ఈడీ నోటీసులు పంపారని తెలిపారు. బీజేపీ బెదిరింపులకు భయపడబోమని, పోరాడుతూనే ఉంటామని పేర్కొన్నారు. ఈనెల 10న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టనున్న ఒకరోజు దీక్షను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బండా ప్రకాశ్‌కు సన్మానం



హన్మకొండ అర్బన్: శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన బండా ప్రకాశ్‌ను టీఎన్జీవోస్ నాయకులు ఆయన స్వగృహంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరి వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం నాయకులు శ్యాంసుందర్, రాము నాయక్, జిల్లా నాయకులు సలీం, సురేష్, రాంప్రసాద్, లక్ష్మీప్రసాద్, రాజేష్‌ఖన్నా, కుమారస్వామి, ప్రణయ్, రాజీవ్, అనూప్, పృథ్వీ, హమీద్, రామాంజనేయులు, హరినాథ్, అశోక్, పైడిద్ద రాజు, అనంతల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళి దేవాలయంలో పూజలు



హన్మకొండ కల్చరల్: భద్రకాళి దేవాలయాన్ని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ కమిషనర్, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి భారతి హోళికేరి బుధవారం ఉదయం సందర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా వారికి ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు, ఈఓ శేషుభారతి ఆలయ మర్యాదలతో స్వాగతించారు. అనంతరం తీర్థప్రసాదాలు, మహాదాశీర్వచనం అందజేసి అమ్మవారి శేషవస్త్రాలు అందజేశారు.

భూ కబ్జాకు యత్నం

ఖిలా వరంగల్: ఓ సీనియర్ జర్నలిస్టు 14 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన లే అవుట్ ప్లాట్‌ను ఆక్రమించేందుకు కొందరు యత్నించారు. దాంతో బాధితుడు గద్దం కేశవమూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు మండలపు వెంకటేశ్వర్లు, మూలగుండ్ల అనూష, చల్లా ఇంద్రజిత్‌రెడ్డి, చల్లా సుధీర్‌రెడ్డి, యశ్వంత్‌తోపాటు పలువురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుమన్ తెలిపారు.

నిందితుడిపై కేసు నమోదు

ఖిలా వరంగల్: బైక్‌ను స్వచ్ఛ భారత్ వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన లేబర్‌కాలనీ 100 ఫీట్ల రోడ్డు సమీపంలోని టీ పాయింట్ వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం లేబర్ కాలనీ ప్రాంతానికి చెందిన దుపాకి శ్రీనివాస్ ఈనెల 2న కూరగాయలు తెచ్చేందుకు బైక్‌పై మార్కెట్ వెళ్లి తిరిగి ఇంటికి బయల్దేరాడు. ఈక్రమంలో లేబర్ కాలనీ 100 ఫీట్ల రోడ్డు సమీపానికి రాగానే ఎదురుగా వచ్చిన బల్దియా స్వచ్ఛ భారత్ వాహనం బైక్‌ను బలంగా ఢీకొట్టింది. దాంతో బైక్‌పై నుంచి శ్రీనివాస్ కిందపడగా అతని తల, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడి కుమారుడు దుపాకి విశ్వాస్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

కాజీపేట: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం కాజీపేట 47వ డివిజన్ కడిపికొండ క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం రాత్రి రోడ్డు దాటుతున్న నేరెళ్ల సాంబయ్య (50) అనే నైట్ వాచ్‌మెన్‌ను వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. దాంతో అతని పలు అవయవాలు నుజ్జునుజ్జయ్యాయి. వెంటనే 108 సర్వీసులో సాంబయ్యను ఎంజీఎం ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ అతడు తుదిశ్వాస విడిచినట్లు సీఐ తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

నివేశన స్థలాలు ఇవ్వండి

నయీంనగర్: జర్నలిస్టులకు నివేశన స్థలాలు ఇవ్వాలని గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్ కోరారు. ఈమేరకు మంత్రి కేటీఆర్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందించారు. వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి.. త్వరలోనే వరంగల్ వస్తానని, అక్కడే చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారని, ఆలోపు మంత్రి దయాకర్‌రావుతో టచ్‌లో ఉండాలని చెప్పారని నాగరాజు తెలిపారు.

ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మాట్లాడుతున్న కేయూ వీసీ రమేష్



జిల్లా కోర్టులో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వేడుకలు



వరంగల్ వ్యవసాయ కళాశాలలో మహిళా దినోత్సవం



ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నగరవ్యాప్తంగా బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సూచించారు.

\- సాక్షి నెట్‌వర్క్



చింతల్‌లో కార్మికులను సన్మానిస్తున్న డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్



హంటర్‌రోడ్డులోని రోహిణి నర్సింగ్ కళాశాలలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ చైతన్య



డీసీసీబీ మహిళా అధికారులు, ఉద్యోగులను సన్మానిస్తున్న చైర్మన్ మార్నేని రవీందర్‌రావు



ప్రతిభ కనబరిచిన మహిళలను సన్మానించి కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ చందన, తదితరులు



మడికొండ: పారిశుద్ధ్య కార్మికులు, ఆశ వర్కర్లతో కార్పొరేటర్ రాధికారెడ్డి



కాజీపేట పట్టణంలో మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



హసన్‌పర్తి: పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న వాసవి క్లబ్ సభ్యులు



కాశిబుగ్గ: సంరక్ష ఆస్పత్రిలో కేక్ కట్ చేస్తున్న మహిళా వైద్యులు



మహిళా సమాఖ్య (సీపీఐ అనుబంధం) ఆధ్వర్యంలో ర్యాలీలో పాల్గొన్న మహిళలు



వరంగల్ ఎస్పీ కార్పొరేషన్ డేటా ఎంట్రీ ఆపరేటర్ జ్యోతిని సన్మానిస్తున్న సిబ్బంది



చైతన్య డీమ్డ్ యూనివర్సిటీలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మహిళా అధ్యాపకులు, ఉద్యోగులు



దేశాయిపేట సీకేఎం కళాశాలలో మహిళలను సన్మానిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు



హనుమకొండ ప్రభుత్వ డైట్ కళాశాల సదస్సులో మాట్లాడుతున్న అడ్వకేట్ గోపికారాణి



వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ, మహిళలు



కాజీపేట రైల్వే ఎలక్ట్రిక్ లోకోషెడ్‌లో ఈఎల్ఎస్ బ్రాంచి సెక్రటరీ రవీందర్, మహిళా కార్మికులు

ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

- హజ్రత్ సయ్యద్ అబ్దుల్లా షహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



వెలిగిపోతున్న రౌషన్ షహీద్ దర్గా

ఖిలా వరంగల్: వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని విశ్వనాథ కాలనీలో హజ్రత్ సయ్యద్ రౌషన్ షహీద్ రహ్మతుల్లాహి హలై ఉర్సు షరీఫ్ ఉత్సవాలు బుధవారం రాత్రి ప్రారంభమయ్యాయి. దర్గా అధ్యక్షుడు సయ్యద్ షా ఆరిఫొద్దీన్ హుస్సైనీ సాబేరి, రాష్ట్రా కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఏకే.తన్వీర్ ఆధ్వర్యంలో రౌషన్ షహీద్ దర్గాకు పట్టువస్త్రాలు కప్పి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

అబ్దుల్లా షహీద్ దర్గాలో వేడుకలు



వరంగల్ రంగశాయిపేటలోని హజ్రత్ సయ్యద్ అబ్దుల్లా షహీద్ రహిమతుల్లా అలై ఉత్సవాలు బుధవారం రాత్రి జరిగాయి. మతాలకు అతీతంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్గాను దర్శించుకున్నారు. 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, సొసైటీ చైర్మన్ కేడల జనార్దన్, ముస్లిం మతపెద్దలతో కలిసి ఎమ్మెల్యే నరేందర్ దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

వైభవంగా మహంకాళి బోనాలు



ఖిలా వరంగల్: వరంగల్ రంగశాయిపేటలోని బుధవారం రాత్రి మహంకాళి బోనాలు వైభవంగా జరిగాయి. డప్పు చప్పుళ్ల మధ్య దేవాలయాలకు మహిళలు చేరుకుని నైవేద్యం సమర్పించి అమ్మవారి మొక్కు తీర్చుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పోశాల పద్మ, గుండు చందన, సొసైటీ చైర్మన్ కేడల జనార్దన్, భక్తులు పాల్గొన్నారు.

పెరిక కుల సభ్యుల సంక్షేమానికి కృషి



పెరిక కుల సంఘం నూతన కార్యవర్గం

ఖిలా వరంగల్: పెరిక కుల ఐక్యతకు మరింతగా కృషి చేద్దామని, కుల సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుదామని నూతన గౌరవ అధ్యక్షుడు దిడ్డి నరేందర్, అధ్యక్షుడు, కేయూ ప్రొఫెసర్ వడ్డె రవీందర్ అన్నారు. వరంగల్ పెరకవాడలోని ప్రతాపరుద్ర కల్యాణ మండపంలో ఎన్నికల కన్వీనర్ దిడ్డి నరేందర్, కో కన్వీనర్ చింతం లక్ష్మీనారాయణ అధ్యక్షతన గ్రేటర్ వరంగల్ పెరిక కుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా దిడ్డి నరేందర్, అధ్యక్షుడిగా వడ్డె రవీందర్, ప్రధాన కార్యదర్శిగా దిడ్డి కుమారస్వామి, ఆర్థిక కార్యదర్శిగా చుంచు కట్టమల్లు, ఉపాధ్యక్షులుగా శ్రీరాం రవి, చింతం యాదగిరి, బుద్దే సురేందర్, సంయుక్త కార్యదర్శులుగా శ్రీరాం రాజేశ్వర్‌రావు, సంగని జగదీశ్వర్, ముద్దసాని శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఏసీరెడ్డి రమేష్, సందసాని నరేష్, ప్రచార కార్యదర్శిగా పూజారి జితేందర్, సంకతాల సంజీవ, పోతరాజు రాజేశ్వర్‌రావు, కారుకూరి భాస్కర్, గజ్జల నరేందర్, కార్యవర్గ సభ్యులుగా బొలుగొడ్డు శ్రీనివాస్, చింతల క్రాంతికుమార్, కట్ల సదయ్య, అప్పని కృష్ణ, బేరే శంకర్, గద్దం శ్రీనివాస్, ముఖ్య సలహాదారులుగా మేడిశెట్టి రాములు, డాక్టర్ సంగని మల్లేశ్వర్, డాక్టర్ తిప్పని రమేష్, చింతం లక్ష్మీనారాయణ, రాధాకృష్ణ, ఎంబాడి రవీందర్, కక్కె సారయ్య, చింతకుంట్ల శ్యామ్ కిరణ్, బేరే వీరన్న, బొలుగొడ్డు సారయ్య, అచ్చ వీరేష్‌బాబు, కానిగంటి శేఖర్, అచ్చ వినోద్‌కుమార్, శ్రీరాం వీరయ్య, వీరప్రతాప్, మల్లికార్జున్, నాగరాజు ఎన్నికయ్యారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



హసన్‌పర్తి: అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మరణించిన ఓ పేదవాడి అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేశారు. ముచ్చర్లకు చెందిన కునూరు రాములుగౌడ్ బుధవారం మృతి చెందారు. ఈమేరకు బాధితుడి మృతదేహాన్ని బీఆర్ఎస్ నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి సందర్శించి అంత్యక్రియలకు రూ.3 వేల ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో స్థానికులు సూర ప్రమోద్, చిర్ర వీరస్వామి, రాకేష్, సాంబశివారెడ్డి, సాయిరెడ్డి, శ్రవణ్, మట్టెడ అనిల్, బొక్క ప్రవీణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు అభినందన



ప్రణవిని సన్మానిస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్



కృతికప్రియను సన్మానిస్తున్న మంత్రి, తదితరులు

కేయూ క్యాంపస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియం ఆవరణలో మొక్కలు నాటారు. అవార్డులు అందుకునేందుకు వచ్చిన మహిళలు.. మంత్రి సత్యవతిరాథోడ్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు హీలియం బెలూన్లను గాలిలోకి వదిలారు. ఇటీవల నిర్వహించిన కేయూలో ప్రాంగణ నియామకాల్లో ప్లేస్‌మెంట్ సాధించిన విద్యార్థిని ప్రణవిని వీసీ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రావు సమక్షంలో మంత్రి సత్యవతి రాథోడ్ అభినందించారు. అలాగే, రాజ్‌భవన్‌లో ఇటీవల నిర్వహించిన జీ–20 దేశాల ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థిని కృతికప్రియను మంత్రి సన్మానించారు.

భవన నిర్మాణ అనుమతి రద్దు చేయాలి



వినతి పత్రం అందజేస్తున్న కార్మిక నాయకులు

కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గలో ఆజంజాహి మిల్లు వర్కర్స్ యూనియన్ కార్యాలయానికి (బిల్డింగ్) సంబంధించిన స్థలంలో అనుమతి లేకుండా చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండలోని డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్‌ను ఆయన నివాసంలో బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ ఆజంజాహి మిల్లు ఏర్పడిన తరువాత కార్మికుల కోసం యూనియన్ కార్యాలయం నిర్మాణం జరిగిందని, దానికి ఇటీవల కొంత మంది దురాక్రమణదారులు నకిలీ పత్రాలు సృష్టించి ఓ వ్యాపారికి అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ, గద్దల జంజీవ, మైదం శ్యామ్ తదితరులు ఉన్నారు.

అయ్యప్పకు గోక్షీరాభిషేకం



కాజీపేట: కాజీపేట శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలోని హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి ఆలయంలో స్వామి వారికి బుధవారం గోక్షీరాభిషేకం నిర్వహించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు రాధాకృష్ణశర్మ ఆధ్వర్యంలో అయ్యప్పకు నిత్యపూజలు, పంచామృతాలు, గోవుపాలతో అర్చకులు అభిషేకం జరిపించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు. ఆలయ అర్చకులు యల్లంబట్ల క్రాంతికుమార్ శర్మ, టంటం హరిస్వామి, ఆలయ ఇన్‌చార్జ్ చొక్కారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు పాటుపడాలి



హంటర్‌రోడ్డులోని క్యాంపు కార్యాలయంలో మహిళలను సన్మానిస్తున్న బండా ప్రకాశ్, తదితరులు

కాజీపేట అర్బన్: మహిళల సాధికారతకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హనుమకొండ హంటర్ రోడ్డులోని క్యాంపు కార్యాలయంలో మహిళలను బండా ప్రకాశ్ బుధవారం సన్మానించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని చెప్పారు. మహిళలను గౌరవించడం తమ సామాజిక బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ అర్బన్ కమిటీ మహిళా విభాగం నాయకురాలు, ధర్మసాగర్ జెడ్పీటీసీ పిట్టల శ్రీలత, ఏఎస్సై శ్రీలత, బయ్యా స్వామి, అశోక్, పులి రజినీకాంత్, రవళి, అనురాధ, కవిత, అరుణ, రమేష్ పాల్గొన్నారు.

కుటుంబ నిర్మాణంలో మహిళలే కీలకం



మాట్లాడుతున్న డాక్టర్ జ్యోతిబాల

కాజీపేట అర్బన్: కుటుంబ వ్యవస్థ నిర్మాణంలో మహిళల పాత్ర చాలా కీలకమైందని డాక్టర్ జ్యోతిబాల తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిట్ వరంగల్‌లోని అంబేడ్కర్ లర్నింగ్ సెంటర్ ఆడిటోరియంలో నిట్ ఉమెన్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన వేడుకల్లో ముఖ్య అతిథిగా నిట్ డైరెక్టర్ సతీమణి డాక్టర్ జ్యోతిబాల పాల్గొని మాట్లాడారు. సమాజంలో మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. పురుషులకు దీటుగా వారు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. నిట్ డైరెక్టర్ ఎన్వీ.రమణారావు, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ పులి రవికుమార్, నిట్ ఉమెన్ సెల్ చైర్‌పర్సన్, ప్రొఫెసర్ శైలజ పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీకి నివాళి

హసన్‌పర్తి: గుండెపోటుకు గురై మృతి చెందిన హసన్‌పర్తి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు గోనెల యాదగిరికి పలువురు బుధవారం నివాళులర్పించారు. బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్‌రెడ్డి, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పిట్టల కుమారస్వామి, గౌరిశెట్టి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో మైనార్టీలకు అవమానం



సమావేశంలో మాట్లాడుతున్న అయూబ్

రామన్నపేట: ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రొటోకాల్ ప్రకారం ఆహ్వాన పత్రికలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, గ్రంథాయల చైర్మన్ అజీజ్‌ఖాన్ పేర్లు లేకపోవడం మైనార్టీలను కించపరచడమేనని కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు అయూబ్ విమర్శించారు. మండిబజార్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లింల పక్షపాతి కేసీఆర్ అని పేర్కొంటున్న బీఆర్ఎస్ నాయకులు.. మైనార్టీలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రజియాపాషా, తుమ్మల్ పాల్గొన్నారు.

పోచమ్మకుంటలో మహిళా క్లినిక్ ప్రారంభం



మెడికల్ ఆఫీసర్‌ను సన్మానిస్తున్న కార్పొరేటర్లు

నయీంనగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్య రక్షణ కొరకు ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఈ అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు అన్నారు. పోచమ్మకుంట పీహెచ్‌సీలో ఉమెన్ క్లినిక్‌ను 8వ డివిజన్ కార్పొరేటర్ బైరి లక్ష్మితో కలిసి చెన్నం మధు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ దీప్తి, యూపీహెచ్‌సీ స్టాఫ్ సరిత, వేణు శరత్, ఉపేంద్ర చారీ, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నిట్‌లో ఘనంగా హోలీ వేడుకలు



కాజీపేటలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో బుధవారం హోలీ సంబరాలు జరిగాయి. నిట్‌లోని 1.8కే హాస్టల్, మైదానంలో విద్యార్థులు ఒకరికొకరు రంగులు పూసుకుని సందడి చేశారు.

\- కాజీపేట అర్బన్